



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 02 నవంబర్ 2025


## ఖమ్మం జమ్మిబండలో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్

# అత్యాధునిక కేంద్రాన్ని ప్రారంభించింది



**ఖమ్మం, సూర్య వైద్య విభాగం మేజర్ న్యూస్ నవంబర్ 1, 2025:** భారతదేశంలోనే అతిపెద్ద బి2సి ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్ చైన్ అయిన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్, ఖమ్మంలోని జమ్మిబండలో తన అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ విస్తరణతో, దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రపంచ స్థాయి, డయాగ్నోస్టిక్ సేవలను అందించాలన్న



విజయ సంకల్పాన్ని మరింత బలపరిచింది. కొత్తగా ప్రారంభమైన ఖమ్మం సెంటర్‌లో అత్యుత్తమ సేవలను అందించడంతో పాటు, సరసమైన ధరల్లో ఖచ్చితమైన డయాగ్నోస్టిక్ సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సెంటర్ ఖమ్మంలోనే తొలిసా రిగా



అధునాతన 3 టెస్లా ఎంఆర్ఐ, 160-స్లైస్ కార్డియాక్ సీటీ, బిఎమ్‌డీ డెక్సా స్కాన్ లాంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి రావడం నగర వైద్య సేవల్లో ఒక పెద్ద మైలురాయి. ఈ సెంటర్‌లో అత్యాధునిక సాంకేతికతతో పాటు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు సేవలందిస్తున్నారు. అన్ని రకాల డయాగ్నోస్టిక్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా 3 టెస్లా ఎంఆర్ఐ,

2లో

### క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా

## తుఫాన్ నష్టం నివేదిక....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-మొంథా తుఫాన్ నష్టం అంచనాల తయారీపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):** క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొంథా తుఫాన్ నష్టం నివేదిక తయారీపై సంబంధిత అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా

2లో

### వాసవి క్లబ్ గ్రేటర్,కన్యకా పరమేశ్వరి ఆధ్వర్యంలో

## పోలీస్ స్టేషన్లో రెండు లక్షల రూపాయల సెక్టార్ హాల్ నిర్మాణం

2లో

ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి వెల్లడి



### నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా

## నివేదిక సమర్పించాలి....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
-నవంబర్ 6 నాటికి పంట నష్టం అంచనాలను తయారు చేయాలి
-మొంథా తుఫాన్ నష్టం అంచనాల తయారీపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్లు

2లో



### మధిర లోతట్టు ప్రాంతాల వరద ముంపు

# శాశ్వత పరిష్కారానికి చర్యలు....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో సత్వరమే పూర్తి చేయాలి
-అంబరుపేట పెద్ద చెరువు కు సంరక్షణ కాల్వర్టర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు
-డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు మధిర లోతట్టు వరద ముంపు ప్రాంతాలు హనుమాన్ నగర్, ముస్లిం కాలనీలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్




2లో

## రేవంత్ వ్యాఖ్యలపై ఖమ్మంలో బీజేపీ ఆగ్రహం



6లో

# మధిర లోతట్టు ప్రాంతాల వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు......

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వర్ష ప్రభావంతో వరద చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయం అయ్యే కాలనీలు, వరద ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మధిర మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్, ముస్లిం కాలనీ లను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరిగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా సమస్యలు పరిష్కారానికి టౌన్ మ్యాప్ లను పరిశీలిస్తూ అధికారులకు అదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, వర్షం తో జరిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టామ్ వాటర్ డ్రెయిన్లు, రోడ్డు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్%ఁ%బీ, మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు, శానిటేషన్, వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలని, రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు, పటిష్ట కాల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్ డైన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, ఆర్-బీ డిఇ శంకర్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక....

మొదటిపేజీ తరువాయి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం అంచనా నివేదికలను తయారు చేయాలని, ఎక్కడ కూడా ఒక ఫిగర్ తప్పు ఉండటానికి వీలు లేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ వల్ల నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి పరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని అన్నారు. నష్టం అంచనా తయారీలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడటానికి వీలు లేదని, పూర్తి పారదర్శకంగా రూపొందించాలని, వీటిని క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని తప్పుడు నివేదికలు ఎక్కడైనా తెలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జమ్మిబండలో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ అత్యాధునిక కేంద్రాన్ని ప్రారంభించింది

మొదటిపేజీ తరువాయి

160-స్లైస్ సీటీ స్కాన్, బిఎమ్‌డీ డెక్సా స్కాన్, డిజిటల్ ఎక్స్-రే, డెంటల్ ఓపీజీ, 3డీ/4డీ అల్ట్రాసౌండ్, స్ట్రెస్ టీఎంసీ, ఈసీజీ, 2డీ ఎకో, పీఎఫ్‌టి, యూరోఫ్లోమెట్రీ మరియు స్పెషాలిటీ ల్యాబ్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ ఛైర్మన్ డా. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఖమ్మంలో ఈ అత్యాధునిక ఇమేజింగ్ సదుపాయాన్ని ప్రారంభించడం, ప్రాంతంలో పెరుగుతున్న ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఒక ముఖ్యమైన మైలురాయి. కేర్, ట్రస్ట్, మరియు సాంకేతికత అనే మూడు మూల స్తంభాలపై నిర్మితమైనదే విజయ డయాగ్నోస్టిక్ సెంటర్. సమాజానికి అత్యుత్తమ నాణ్యత గల డయాగ్నో స్టిక్ సేవలను అందించాలన్న మా కట్టుబాటును ఈ కొత్త సెంటర్ మరింత బలపరుస్తోంది," అని తెలిపారు. సుప్రితా రెడ్డి , విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ మాట్లాడుతూ, "మేము ఎల్లప్పుడూ అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను అందించడంలో కట్టుబడి ఉన్నా. ఖమ్మం సెంటర్ ద్వారా అత్యాధునిక పరికరాలు, నిపుణుల బృందం, మరియు పూర్తి స్థాయి డయాగ్నోస్టిక్ సేవలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చాం. ఖమ్మం ప్రజలు మా ప్రపంచ స్థాయి సేవలను వినియోగించుకొని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాం" అన్నారు. కస్టమర్లకు మరింత సౌకర్యం కల్పించేందుకు, ఈ సెంటర్‌లో ఆన్‌లైన్ బుకింగ్, హోమ్ సాంపిల్ కలెక్షన్, త్వరిత రిపోర్ట్ యాక్సెస్ వంటి సేవలు విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ మొబైల్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. నాలుగు దశాబ్దాల అనుభవంతో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ డయాగ్నోస్టిక్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలను అందించే దిశగా కృషి కొనసాగిస్తోంది. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ గురించి విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ భారతదేశంలోనే అతిపెద్ద B2C-కేంద్రీకృత ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్ సంస్థ. ఇది సరసమైన ధరలలో అత్యున్నత నాణ్యత గల సేవలను అందించడంపై దృష్టి సారిస్తూ, రేడియాలజీ మరియు పాథాలజీ పరీక్షల యొక్క విస్తృత శ్రేణిని అంది స్తుంది. ఇందులో అత్యుత్తమ శ్రేణి పరికరాలతో పాటు, 300 మందికి పైగా ప్రత్యేక మరియు సూపర్-స్పెషలైజ్డ్ రేడియాలజిస్టులు మరియు పాథాలజిస్టులు సేవలందిస్తున్నారు. ఇది అన్ని పరీక్షలలో త్వరితగతిన ఫలితాలు అందిస్తూ, అధిక నాణ్యత గల రిపోర్టింగ్ ఉండేలా చూస్తుంది, తద్వారా వైద్యులు సమర్థవంతమైన మరియు కచ్చితమైన చికిత్సను అందించగలుగుతారు. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ సేవలు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ మరియు NCR (జాతీయ రాజధాని ప్రాంతం) వ్యాప్తంగా 160కి పైగా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయి.

# నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి....

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్టం అంచనా నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మొంథా తుఫాన్ నష్టం అంచనాల నివేదికలు తయారీపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలు నిర్ణీత నమూనాలో నవంబర్ 6 నాటికి అందించాలని, వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓ. క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్దం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు. విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం అందించే సహాయం చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష లో లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లు అందుబాటులో ఉన్న నిధులతో తాత్కాలిక మరమ్మత్తులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని అన్నారు. ఎస్.డి.ఆర్. ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. నిధులు ఎంత వరకు అవసరం అవుతాయో పక్కా సమాచారంతో వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సరిత, ఎన్పిడిసిఎల్ డిఇ రామారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలపై ఖమ్మంలో బీజేపీ ఆగ్రహం

## -పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమే
## - బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
## -ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద దిష్టిబొమ్మ దహనం.




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు.

ఖమ్మం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. భారత సైన్యాన్ని విమర్శిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తూ, అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశద్రోహ వ్యాఖ్యలను ఖండించాలని, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆయన వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. భారత సైన్యం దేశ గౌరవం కోసం రాత్రింబగళ్లు కాపలా కాస్తుంటే, ముఖ్యమంత్రి మాత్రం పాకిస్తాన్ పక్షాన మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఇది కేవలం రాజకీయ తప్పు కాదు, దేశద్రోహానికి సమానం అని ఆయన స్పష్టం చేశారు. భారత సైన్యం ప్రపంచం గర్వపడేలా ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిందని, ఆ విజయం రేవంత్ రెడ్డి వంటి నాయకులకు అసహనంగా మారిందని కోటేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు దేశ వ్యతిరేక శక్తులకు బలం చేకూర్చేవిగా ఉన్నాయని ఆయన ఆక్షేపించారు. ఇలాంటి వ్యాఖ్యలపై సీఎం వెంటనే క్షమాపణ చెప్పకపోతే భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కేవలం రేవంత్ వ్యాఖ్యలకే కాదు, దేశాన్ని అవమానించే ప్రతి రాజకీయ నాయకుడికి హెచ్చరిక అని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ డా.. నెల్లూరి బెనర్జీ ఉపాధ్యక్షులు వీరెల్లి రాజేషు, నగరికంటి వీరభద్రం, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు, మంద సరస్వతి, రజిని రెడ్డి, పమ్మి అనిత, కొణతం లక్ష్మీనారాయణ, రవి గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, పీవీ చంద్రశేఖర్, మాధవ్, వీరభద్ర ప్రసాద్, ఐటీ సెల్ కందుల శ్రీకృష్ణ, ఆఫీస్ సెక్రెటరీ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తోటకూర శేషగిరిరావు లక్ష్మీ దంపతులు

**కల్లూరు సూర్య న్యూస్ నవంబరు 1 :**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన రామిశెట్టి నాగేశ్వరరావు రాధిక దంపతుల ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం వేదపండితుల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు లక్ష్మీ దంపతులు హాజరైనారు అనంతరం తోటకూర మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ నిర్మాణ గృహాలు పేదవారికి ఒక వరం అని అన్నారు అంతే కాకుండా సోనియమ్మ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు చొరవతో సత్తుపల్లి నియోజకవర్గంలోని ఇందిరమ్మ గృహాలు పేదవారికి ఒక మంచి వరము అని తోటకూర తన ఆనందాన్ని వ్యక్తం చేశారు గత తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లలో పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ పాలకులు ఆనాడు డబుల్ బెడ్ రూమ్ లు ఆశ పెట్టి ఏ గృహంలోకి వెళ్లిన వర్షం వస్తే చాలు వర్షపు నీరు ఇండ్లలో నిల్వ ఉండటం వల్ల వారు అట్టి గృహాల్లో ఉండలేక పోయారని ఆయన ఎద్దేవా చేశారు రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని తోటకూర అన్నారు ఎన్నడూ లేని విధంగా ఇప్పుడున్న పరిస్థితిని బట్టి చూస్తే ఇందిరమ్మ గృహాలు ఎక్కడా లేని విధంగా తయారు చేశారని గృహాల యజమానులు వారి వారి ఆశాభావాలను వ్యక్తం చేస్తున్నారు అందులో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ విజయకుమార్, తోటకూర శేషగిరి రావు ప్రధాన అనుచరులు అయినటువంటి రామిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో ఊహించని రీతిలో ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటున్నారని నాగేశ్వరరావు తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోటకూర శేషగిరిరావు ప్రధాన అనుచరులు కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి భూక్యా రవీంద్రబాబు మాజీ గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు దొబ్బల రామారావు రామిశెట్టి కృష్ణ వారి బంధుమిత్రులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం- ఇల్లందు రోడ్డును తక్షణమే మరమ్మత్తులు చేయాలి

**-ఈ రహదారి పైన ఎన్నో ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు.. వెంటనే ఈ రహదారిని మరమ్మతులు చేయాలని ఆరుణ కోరారు.**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి నవంబర్ 1)సింగరేణి మండలానికి దగ్గరలో ఉన్న ఆర్ అండ్ బి రహదారి దుస్థితి ఎలా ఉందో..ఖమ్మం ఇల్లందు రహదారి వర్షాలకు దెబ్బతిని మోకాల్లోతు గుంటల ఏర్పడి నిత్యం వాహనదారులు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని లిమాజీ జెడ్పిటిసి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకురాలు సంద్ర అరుణ అన్నారు శనివారం నాడు కారేపల్లి లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణికులు తిరుగుతున్న రద్దీరుట్లలో ఇన్ని రోజులుగా గుంతలు పడి ఇబ్బంది పడుతున్న అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు .బాలింతలు వృద్ధులు పిల్లలు ద్విచక్ర వాహనదారులు అనేకసార్లు ప్రమాదాల గురై ప్రాణాప్రయస్థితి నుంచి బయటపడ్డా కూడా పాలకుల స్పందించరా అని ఆమె ప్రశ్నించారు మరీ ముఖ్యంగా కొమ్ముగూడెం, లింగాల క్రాస్ రోడ్,కరెంట్ ఆఫీస్, లలితాపురం,తదితర ప్లేసుల్లో మరింతగా దెబ్బతిన్నదని వారు ఆరోపించారు.ఇల్లందు, వైరా ఎమ్మెల్యే ఇద్దరు స్పందించి తక్షణమే తాత్కాలిక మరమ్మతులైన చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు.తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ఎకరానికి 50వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని.ఈ సందర్భంగా ఆమె అన్నారు.భూమికోసం భుక్తి కోసం ఈ దేశం కోసం తమ విలువైన ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఒకటి నుంచి తొమ్మిదో తారీఖు వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సభలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,రైతు సంఘం నాయకుడు తేజ నాయక్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయ వెంకన్న,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డు ప్రమాదంలో వివాహిత దుర్మరణం

**- బైక్ పై వెళుతున్న దంపతులను ఢీకొట్టిన లారీ.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్రం సంపూర్ణ (45) వివాహిత దుర్మరణం చెందింది. పెనుపల్లి మండలం లంకపల్లి వద్ద బైక్ పై వెళుతున్న దంపతులను వెనక నుండి ఢీకొట్టడంతో భార్య మృతి చెందగా భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన గుర్రం సంపూర్ణ, గుర్రం వెంకట దాసుగా గుర్తించారు.వివరాల్లోకి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రావికంపాడు గ్రామం నుండి జీనుగు మల్లి బైక్ పై వెళుతుండగా లంకపల్లి గ్రామం వద్ద వెనక నుండి లారీ ఢీకొట్టడంతో భార్య గుర్రం సంపూర్ణ లారీ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగం, ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ శ్రీనివాస్, మసీద్ భాషా ఘటన స్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై కుమారుడు ఫిర్యాదుతో ఎస్సై కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన లారీని వివిఎం బంజర్ పోలీస్ స్టేషన్ తరలించారు.

# తుఫాన్ బాధిత రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**-సిపిఎం పార్టీ డిమాండ్ :**



**వైరా సూర్య ఆర్సీఃఃః**
తుఫాను ప్రభావం వల్ల నష్టం జరిగిన బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం వైరా డివిజన్ నాయకులు టాటా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వైరా మండలం పరిధిలోని అష్ట గుర్తి గొల్లలపాడు గ్రామాల్లో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను సిపిఎం వైరా రూరల్ బృందం పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరావు మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు తీరా పంటకు చేతికి వచ్చే సమయానికి తుఫాను వల్ల పంటలకు అపార నష్టం వాటిల్లి రైతులకు తీరని అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టం జరిగిన పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల నష్ట పరిహారం అపార పంట పంట నష్టం జరిగిన రైతులకు ఏమాత్రం ఉపశమనం కలిగించదని అన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 రూపాయలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. తడిసిన ప్రత్తి,వరి ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కమిటీ సభ్యులు చిత్తూరు నాగరాజు, చిత్తూరు లక్ష్మణ్, కిలారి శ్రీనివాసరావు, శ్రీరామనేని వెంకటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసరావు, రైతులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు

# షాదీ ముబారక్ చెక్కు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

మంత్రితుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం స్థానిక 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్ లో లబ్ధిదారైన షేక్ కౌసర్ బేగంకు షాదీ ముబారక్ చెక్కును కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లి సందర్భంలో వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయార్థం షాదీ ముబారక్ చెక్కును మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నగర ఓబిసి సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, ఓబిసి అధ్యక్షుడు తుపాకుల మధు, గుంటుపల్లి పద్మ , జిపిఓలు షేక్ హైమద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**-మధిర లోతట్టు ప్రాంతాల వరద ముంపు కు శాశ్వత పరిష్కారానికి చర్యలు... కలెక్టర్**

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో సత్వరమే పూర్తి చేయాలి.... కలెక్టర్**

**-అంబరుపేట పెద్ద చెరువు కు సంరక్షణ కాల్వర్టర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు... కలెక్టర్**





మధిర, సూర్య మేజర్ న్యూస్: ఎడతెరిపి లేకుండా కురిసే వర్ష ప్రభావంతో వరద చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆయన పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయం అయ్యే కాలనీలు, వరద నీటి తో ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలలో కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక హనుమాన్ కాలనీ, ముస్లిం కాలనీ లను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరుగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా పరిష్కారానికి టౌన్ మ్యాప్ లను పరిశీలిస్తూ అధికారులకు అదేశాలు ఇచ్చారు. ఆయా కాలనీ ఆయా కాలనీ ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, వర్షం తో జరిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టామ్ వాటర్ డ్రెయిన్లు, రోడ్డు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్%డ%బీ, మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు, శానిటేషన్, వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలని, రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు, పటిష్ట కాల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్ డైన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, ఆర్%డ%బీ డిఇ శంకర్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్, అధికారులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో పొంగులేటి,కోరం,తో పాటు పాల్గొన్న మల్లిబాబు యాదవ్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచారానికి కేవలం 9 రోజులు మాత్రమే ఉన్నందున అధికార ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం జిల్లా నుండి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ రేహమత్ నగర్, ఇందిరానగర్ కృష్ణానగర్ యూసఫ్ గూడ ప్రాంతాలలో, శనివారం ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి , అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, యాదవ సంఘ%శీ% నాయకులు పాల్గొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు నామినేషన్ వేసిన రోజే ఖాయమైందని, అత్యధిక మెజారిటీ లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మోసాలతో అవినీతికి పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ను ఏటీఎంగా వాడుకుందని, తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలో కి వచ్చి ప్రజలను నిలువు దోపిడీ చేసి, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ



రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, సానుభూతితో ఓట్లు వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని, స్థానికతకు అభివృద్ధికి ఓటు వేయాలని పొంగులేటి, కోరం ఓటర్లను అభ్యర్థించారు. రాజకీయాలు పార్టీలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్, జానీ బాయ్,బడే సాబ్, బార్ల బాబురావు కొప్పుల శ్రీనివాసరావు, పుట్టా ఉపేందర్,చిన్న వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్, శేఖర్, వరదబోయిన నరసింహారావు ప్రతాప్ సాయి యాదవ్, చిలకల రామకృష్ణ దేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు, పద్మా యాదవ్, మల్లికార్జున్, పాల్గొన్నారు.

# బోరు పంపు ప్రారంభం

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

స్థానిక మండల పరిధిలో గల గరికపాడు గ్రామంలో యావే సమాజ ప్రార్థన మందిరం వద్ద శనివారం జీ ఎస్ ఎస్( గ్రేస్ సర్వీస్ సొసైటీ) వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోరు పంపును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పేద ప్రజలకు గ్రేస్ సంస్థ చేస్తున్న సేవలు మరువలేని అన్నారు. అనంతరం గ్రామస్తులు జీసస్ సంస్థ అధినేత బిషప్ జాకబ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు బాబురావు, సురేష్,సులేమాన్,సంస్థ సిబ్బంది ఎర్నెస్ట్ పాల్,జాన్,సతీష్,నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

**58 డివిజన్ వాస్తవ్యులు వీరమల్ల మున్నయ్య- శ్రీదేవి దంపతుల కుమారుడు జీవన్ సాయి-గాయత్రిల వివాహం తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి నందు జరిగింది.. నేటిరోజు వారి స్వగృహం రాపర్తి నగర్ 2 నందు రిసెప్షన్ కార్యక్రమంకు హాజరయ్యి నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు..**

# శ్రీరామ్‌నగర్ కాలనీకి డివైడర్ ఏర్పాటు చేయాలి..

**-మిత్రపక్షాల ఆధ్వర్యంలో ధర్నా**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ని హైదరాబాద్ టు ఖమ్మం రాష్ట్రీయ రహదారిపై శ్రీరామ్నగర్ కాలనీలోకి ఎంట్రీ అయ్యే విధంగా డివైడర్ను నిర్మించాలని శనివారం సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కాలనీలో నివాసం ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, కాలనీవాసులు ఈ రహదారి నుండి ప్రయాణం చేస్తారని, ఇక్కడ డివైడర్ ఏర్పాటు చేయకపోతే కాలనీవాసులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని మిత్రపక్షనాయకులు కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు పరిశీలన చేసి డివైడర్ ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకుడు దండి రంగరావు పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, యువజన సంఘం సభ్యుడు పానమాకుల కృపాకర్ సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగుండ్ల గోపి, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, శేషి రెడ్డి, కాలనీవాసులు వెంకన్న ఉన్నారు.

# పల్లా జాన్ రాములు జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): పల్లా కిరణ్ ఆధ్వర్యంలో పేదల పక్షపాతి,పీడిత ప్రజల నాయకులు ఆయన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు స్వర్గీయ కీ. శే శ్రీ పల్లా జాన్ రాములు 87 జయంతి సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. స్థానిక ఖమ్మం మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో స్వర్గీయ కీ.శే శ్రీ పల్లా జాన్ రాములు జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం భారీ సక్సెస్ అయింది. ఈ వైద్య శిబిరానికి సుమారు 1000 మందికి పైగా చిన్నారులు,పెద్దలు, నిపుణులైన వైద్యులచే వైద్యం చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది. సుమారు 1000 మంది పైగా ప్రజలకు ఉచిత మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పల్లా కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దలు ప్రముఖులు ప్రజలు స్వర్గీయ కీ. శే పల్లా జాన్ రాములు ని స్మరించుకుని నివాళులు అర్పించడం జరిగిందిపల్లా కిరణ్ సేవలను కొనియాడుతూ శాలువా కప్పి సత్కరించారు.

# నిర్లక్ష్యానికి విధుల నుండి బహిష్కరణ

- మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందిని విధుల నుండి తొలగింపు
- ఉత్తర్వులు జారీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ
- ఎస్ఓ ఇన్చార్జి బాధ్యతలు రద్దు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

టేకులపల్లి మోడల్ స్కూల్ అనుబంధ బాలికల వసతి గృహ సిబ్బందిపై బహిష్కరణ వేటు పడింది. హాస్టల్ నిర్వహణలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏడుగురు హాస్టల్లో సిబ్బంది ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగిస్తూ.. మరొకరిని ఇన్చార్జి బాధ్యతలు నుంచి తప్పిస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మోడల్ స్కూల్లో బాలికల హాస్టల్ నిర్వహణ జరుగుతుంది. అందులో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అల్పాహారం అందించడం లేదని అనేక సమస్యలతోకొట్టుమిట్టాడుతున్నామని విద్యార్థులు అక్టోబర్ 23న హాస్టల్ ప్రాంగణంలో భారీ ఎత్తున నిరసన చేపట్టారు. ఈ విషయంపై నేటి దినపత్రిక సూర్య పత్రికలో ప్రచురించిన హాస్టల్ బాలికల అవస్థలు, హాస్టల్ బాలికల భరోసా ఎక్కడ వరస కథనాలకు అధికారులు స్పందించారు. మరుసటి రోజు జిల్లాస్థాయి కల్లూరు సబ్ కలెక్టర్, తహసీల్దార్, యం ఇ ఓ అధికారులు హాస్టల్లో సందర్శించి విచారణ చేపట్టారు.



అనంతరం నివేదికను సిద్ధం చేసి జిల్లా విద్యాశాఖ అధికారిక అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్కు నివేదిక పంపించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఏడుగురు ఉద్యోగులు కేర్ టేకర్ అరుణ కుమారి, ఏఎన్ఎం ఇస్తేరు, హెడ్ కుక్ టి. పుల్లమ్మ, అసిస్టెంట్ కుక్ లు రమాదేవి, జి. రాధ, వాచ్మెన్ నాగశిరోమణి, స్కావెంజర్ కృష్ణవేణి లను విధుల నుండి పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారిని వెంకటరమణ ఇంచార్జ్ భాధ్యతల నుండి తప్పించి




కేవలం కేజీబీవీ లో పూర్తిస్థాయి విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయం పై స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, యంఇఓ సత్యనారాయణలు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారి, అదనపు కలెక్టర్ పి. శ్రీజ జారీ చేసిన ఉత్తర్వులను సిబ్బందికి అందజేసినట్లు తెలిపారు. నూతన సిబ్బందిని మరో మూడు నాలుగు రోజుల్లో నియమించే వరకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ వంట సైతం తాత్కాలికం గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాస్టల్ సిబ్బంది పై తీసుకున్న చర్యల పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎవరికైనా చర్యలు తప్పవని చర్యలు ఉంటాయినే సంకేతకం పట్ల పలువురు నిర్లక్ష్యం వహించే ఉద్యగుల గుండెల్లో భయం నెలకొంది. ఉద్యోగుల పై చెర్యలతో సరి పెట్టకుండా హాస్టల్ లో పలు రకాల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థునుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృత ప్రచారం

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, వెంగళరావు నగర్ లో నవీన్ యాదవ్ గెలుపు కోసం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు విస్తృత ప్రచారం.. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని 127 బూత్ లలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నామమాత్రం పోటీ కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ..ప్రతి ఒక్కరూ



నవీన్ యాదవ్ చేతి గుర్తు పైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మల్లన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ చిలకల రామకృష్ణ,స్థానిక నాయకులు కోలేటి జానకిరామ్, వెంకట్,సీత తదితరులు పాల్గొన్నారు..

# విజయ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినికి జె ఎన్ టీ యూ హెచ్ గోల్డ్ మెడల్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



జెఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయం 2024–25 విద్యా సంవత్సరానికి గాను ప్రకటించిన గోల్డ్ మెడల్ జాబితాలో విజయ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎం శాంతి గోల్డ్ మెడల్ కు ఎంపికైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని తనికెళ్ళ సమీపంలో గల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో శాంతి సి ఎస్ సి (ఏ ఐ – ఎం ఎల్) విభాగంలో విద్యను అభ్యసించారు.ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్,వైస్ చైర్పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి శాంతిని అభినందిస్తూ,ఆమె కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శమన్నారు. ప్రిన్సిపల్ డా. వి.చిన్నయ్య శాంతిని అభినందిస్తూ, ఎంతో పట్టుదల క్రమశిక్షణతో తను అనుకున్న లక్ష్యం కోసం చదువుతున్న శాంతి కి గోల్డ్ మెడలిస్తూగా ఎంపిక కావడం కాలేజీకి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు.అలాగే సీఎస్ఎమ్ విభాగాధిపతి సంధ్యారాణి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, వివిధ విభాగాల అధిపతులు శాంతిని అభినందించారు.

# దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి ఖమ్మం నుండి భారీగా బయలు చేరిన జనం

- ఖమ్మం నుండి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల శ్రేణులు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ “పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ” పిలుపు మేరకు నిరసన ర్యాలీ లో కార్యక్రమం లో భాగంగా శనివారం ఖమ్మం జిల్లా నుండి భారీగా తరలి వెళ్ళినా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, గావాయి పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ, ఎంఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య ఖమ్మం నగర నాయకులు బాగి శీను,తురుగంటి రాము, చెరుకుపల్లి రాజు , తిరుమలయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణం , ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ సానుభూతిపరులు,తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ 12 వ మండల మహాసభలను విజయవంతం చేయండి

-ఖమ్మం జిల్లా కార్యదర్శి నిర్మల కుమారి

వేంసూరు సూర్య మేజర్ న్యూస్



నవంబర్ 2 ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంసూరు లో నిర్వహించ బోతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఫ్ ) వేంసూరు మండల శాఖ 12వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కే నిర్మల కుమారి కోరారు. ఈ మేరకు వేంసూరు ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహాసభకు ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో హాజరై కమిటీ పనితీరుపై చర్చించాలని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయించుకోవాలని, ఉపాధ్యాయులకు మంచి సర్వీస్ అందిస్తూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ఎల్లవేళలా కృషి చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరియొక జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర రెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర చారి, ఉపాధ్యక్షులు కిషోర్, శ్రీనివాసరెడ్డి, మారేశ్వరరావు, దీన్ దయాల్ రెడ్డి, యాకూబ్ ఆలీ, భాస్కర్, రాఘవ, హాసీనా బేగం సత్యవాణి, రాధాకృష్ణ, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో “అమ్మ పేరు మీద ఒక మొక్క”

-దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో, డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ కమరతపు భానుచందర్ గారి సహకారంతో, శ్రీ సాయి గణేష్ యూత్ క్లబ్ అధ్యక్షురాలు కదారి ఉష నేతృత్వంలో “ఒక పేడ్ మాకే నామ్” కార్యక్రమం భాగంగా దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటడం, వ్యాసరచన ( ఎస్సై రైటింగ్ ), ప్రతిజ్ఞ ( ప్లెడ్జ్ టేకింగ్ ), అవగాహన కార్యక్రమం ( అవేర్నెస్ ప్రోగ్రాం ) మరియు ర్యాలీ నిర్వహణ కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ , చిరంజీవి కి మరియు కళాశాల యాజమాన్యానికి మై భారత్ ఖమ్మం వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సదస్సు

**- స్వయం సహాయక సంఘాల మహిళలకు నగదు రహిత లావాదేవీలపై శిక్షణ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కిష్టా రం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా స్వయం సహాయ సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళలు తమ నెలవారి వాయిదాలు దళారుల చేతికి చిక్కకుండా నగదు రహిత లావాదేవీలు జరిపే విధంగ అవగాహన తరగతులు ఏర్పాటు చేశారు.బ్యాంకు లావాదేవీలపై స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యవహరించవలసిన తీరును,ఫోన్ పే యాప్ ద్వారా నగదు చెల్లింపు విషయాలపై షేక్.రహీమ(సి.ఆర్.పి) చిత్రపటాలు చూపిస్తూ వైకుంఠపాణి ఆటతో వివరించారు.ఈ సందర్భంగా రామారావు(సి.సి) మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల ద్వారా రుణాలు పొందిన మహిళలు ధనాన్ని వృధా చేయకుండా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని మహిళ తన కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సి.సి రామారావు తన విధి నిర్వహణ ప్రాంతంలోని ప్రతి మహిళ ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాగా.జమలమ్మ (వి.వో.ఏ),పాలకుర్తి.రాణి (సి.ఎస్.పి) అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడే సంఘం :ఏఐటియుసి

**-ఏఐటీయూసీ యర్రాబాబు వైరా నియోజకవర్గ ఇంచార్జ్**



**వైరా సూర్య ఆర్సి ః** భారతదేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదటిసారిగా నినది ంచిన సంఘం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సంఘం ఏఐటియుసి అని జిల్లా నాయకులు యా ర్రబాబు అన్నారు. నేటికీ ఏఐటీయూసీ పుట్టి నూట ఆరు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వైరా రింగురోడ్ సెంటర్ నందు ఏఐటియుసి పతాకావిష్కరణ ఏఐటియుసి మండల కార్యదర్శి జిల్లా నాయకులు గారపాటి అశోక్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సిపిఐ నాయకులు యర్రా బాబు ఆనాడు గనులలో ఖర్జానాలలో కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు కావాలని పోరాడి సాధించుకున్న సంఘం అని అన్నారు. ఏఐటియుసి పోరాటాల ఫలితంగా భారతదేశంలో జరిగిన అనేక ప్రభుత్వం రంగ సంస్థలను నెలకొల్పటం జరిగింది నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికుల హక్కుల కోసం ఉన్న చట్టాలను రద్దు చేస్తూ పాల్పడుతుందని విమర్శించిన. భవిష్యత్తులో కార్మికుల హక్కులు కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా భారత మాజీ పార్లమెంట్ సభ్యులు ఏఐటి యుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గురుదాస్ గుప్తా వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు మరియు ఎఐటియుసి నాయకులు మూటకొండ తేలపుట్ల రాంబాబు ఏర్పుల ఆంద్రం ఇనపనూరి ముత్తయ్య అక్కకి శెట్టి రామకృష్ణ పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## లింగంబంజరలో పూరాతన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి నవంబర్ 1) సింగరేణి మండలంలో లింగం బంజర పురాతన శివాలయంలో శని వారం జంట నాగేంద్రుల స్వామి వారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి విగ్రహాన్ని కారేపల్లి క్రాస్ రోడ్డు, లింగం బంజర గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. శనివారం ఉదయం నుండి శివాలయం ప్రాంగణంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమై విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహించారు. ఈ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు హాజరయ్యారు. ఆలయ పూజారి వీరభద్రాచారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంను ఆలయ ధర్మకర్త పోదిలి బిక్షమయ్య కుటుంబ సభ్యులు,విగ్రహదాత పొదిలి శశి కుమార్ దంపతులు, గ్రామ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భవిష్యత్తు టెక్నాలజీలకు దారి పవర్ BI

**-.స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో పవర్ BI వర్క్‌షాప్.**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలో స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో పవర్ BI వర్క్‌షాప్. ఈ కార్యక్రమాన్ని కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభం లో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ పవర్ BI అనేది మైక్రోసాఫ్ట్ సంస్థకు చెందిన శక్తివంతమైన టూల్, ఇది డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో సహాయపడుతుంది అని ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కూడా ఉపయోగించవచ్చు అని ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లకు మరియు డేటా విశ్లేషణలో ఆధునిక పద్ధతులు నేర్చుకోవడం మరయు ప్రాక్టికల్ హాండ్స్-ఆన్ అనుభవం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కంపెనీ ల లో రియల్-టైమ్ కేస్ స్టడీస్ కి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ హెడ్ ట్రైనింగ్ జగదీష్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులకు పవర్ BI లో డేటా విశ్లేషణ, విజువలైజేషన్, మరియు రిపోర్టింగ్ అనే అంశాలపై శిక్షణ ఉంటుందని, భవిష్యత్తు అంతా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ సైబర్ సెక్యూరిటీ రంగాల్లో నడుస్తున్న ఈ తరుణంలో మైక్రోసాఫ్ట్ పవర్ బి ఐ కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులు నూతన టెక్నాలజీలపై



ఎప్పటికప్పుడు తర్ఫీదు పొందాలని నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్ గా సాధన చేసినప్పుడే అది ఉపయోగకరమని అన్నారు.డాక్టర్ జే. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు డేటా అనలిటిక్స్ లో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని గొప్ప అవకాశం. ఇది వారి భవిష్యత్తు కెరీర్ అభివృద్ధికి మరియు ప్రాం గణ నియామకాలలో ఎంపికవ డానికి ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు. ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు కంపెనీలలో రియల్ టైం ప్రాక్టీస్ చేసిన అనుభవాన్ని కూడా పొందవచ్చు అన్నారు. కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ పవర్ %దీ×% ప్రొఫెషనల్ నైపుణ్యాలు డేటా అనలిటిక్స్, బిజినెస్ ఇంటెలిజెన్స్ రంగాల్లో విద్యార్థులకు కొత్త అవకాశాలు మల్టీ నేషనల్ కంపెనీలు కల్పిస్తున్నాయని ఈ శిక్షణా వర్క్ షాప్ ద్వారా విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా రూపొందించాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ చార్యులు,డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

## ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను ఉదృతం చేద్దాం

**- మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం.**

**- అమర్లపూడి శరత్ పి డి ఎస్ యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు.**

**- పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలో మహాసభ.**






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను ఉదృతం చేయాలని లి-అమర్లపూడి శరత్ పి డి ఎస్ యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పిలుపుని చ్చారు. శనివారం పి.డి.ఎస్.యు. సత్తుపల్లి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా. జూనియర్ కాలేజీ నందు జిల్లా నాయకులు షిలార్ పాషా అధ్యక్షత నా కాలేజీ 23వ మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శరత్ రాష్ట్ర మాట్లాడుతూ భూమి, భుక్తి ,విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ ,పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం స్థాపన కోసం పోరాడుతూ అమరులైన వీరుల ప్రాణత్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. విప్లవకారులు మరణించినప్పటికీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటాల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని తెలిపారు.78 సంవత్సరాల భారత పార్లమెంటరీ పాలన ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయిందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, అరికట్టలేక పోయారని, ప్రజలకు కనీసం అంతరాలు లేని ఉచిత విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ దళిత ,గిరిజన ,బడుగు, బలహీన పేద వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల మాటేమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.కాలేజీనాయకులు. మనీషా,హసీనా, మానస,పల్లవి,మాధురి,అలేఖ్య,శ్రీలేఖ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గ్రేటర్,కన్యకా పరమేశ్వరి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో రెండు లక్షల రూపాయల సెక్టార్ హాల్ నిర్మాణం

**-ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి వెల్లడి**

**సూర్య ప్రతినిధి /నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి ,20 23 నెలకొండపల్లి ,శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారదా దేవి సంయుక్త సహకారాలతో ఈరోజు ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఖమ్మం బి.తిరుపతిరెడ్డి, కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సంజీవ్, ముదిగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్,మురళి,ఖమ్మం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు,నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి సంతోష్,సహాయ సహకారాలు అందించినటువంటి ఆఫీసర్స్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు, 20 23 నేలకొండపల్లి అధ్యక్షులు బోనగిరి రామ శేషయ్య ,శ్రీ కన్యకా పరమేశ్వరి అధ్యక్షులు కొత్త శారద దేవి, షరాబూ పవన్, కనమర్లపూడి శ్రీధర్,రేగూరి వాసవి,దోసపాటి చంద్రశేఖర్,కొత్త రమేష్, తెల్లాకుల అశోక్ జయశ్రీ, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి,కొత్త కరుణ,కురువెళ్ళస్వాతి, వనిత భక్తరామ దాస్




అధ్యక్షులు కొత్త నవ్య 20 20 అధ్యక్షులు క్రాంతి కిరణ్,వాసవి భవన అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం ఎర్ర నాగేశ్వరరావు వాసవి క్లబ్ సభ్యులు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూస సీతారాములు, నెల్లూరు భద్రయ్య పిఎస్ నేలకొండపల్లి స్టాఫ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు ప్రజా సౌకర్యార్థం సీసీ కెమెరాలకు రెండు మానిటర్లు పోలీస్ శాఖ వారు అడిగిన వెంటనే జిల్లా గవర్నర్ మాట్లాడుతూ... రెండు మానిటర్లు అతి త్వరలో పోలీస్ స్టేషన్ కి ఇస్తామని వాగ్దానం చేశారు.

# నవంబర్ 3లోగా పోస్ట్ మెట్రిక్ దరఖాస్తులలో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలి....

**-జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జ్యోతి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నవంబర్ 3 లోగా పోస్ట్ మెట్రిక్ దరఖాస్తులలో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరులో తలెత్తుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించ వలసిం దిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఆధార్ నంబరు బ్యాంకు ఖాతాకు లింక్ లేకపోవడం, కాలేజీలో ఫస్ట్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తికాని దరఖాస్తులు ఇంకా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డిజిటల్ కి ద్వారా ఫార్వర్డ్ చేయని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు అన్నారు.సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, అన్ని పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా ఈ పాస్ పోర్టల్ లో పూర్తి చేయాలని, ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 3 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యార్థులు తమ ప్రస్తుత బ్యాంకు ఖాతాలో ఆధార్ సీడింగ్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే, వారికి పోస్టాఫీస్ లో కొత్తగా అకౌంట్ ఓపెన్ చేయమని సూచించాలని, పోస్టాఫీస్ అకౌంట్ ఆధార్ లింక్ అయిన తర్వాత, ఆ వివరాలు ఈ-పాస్ పోర్టల్ లో ఆటోమేటిక్ గా అప్ డేట్ అవుతాయని, కాబట్టి విద్యార్థులు వెబ్ సైట్ లో స్వయంగా అప్ డేట్ చేయాల్సిన అవసరం లేదని అన్నారు.జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లు పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా జిల్లా కార్యాలయానికి డిజిటల్ కీ ద్వారా సమర్పించాలని, ఈ విషయంలో ఏవైనా నిర్లక్ష్యం, అనాసక్తి లేదా ఆలస్యం జరిగితే, సంబంధిత ప్రిన్సిపాల్ విద్యార్థుల స్కాలర్షిప్ మంజూరులో ఆలస్యం లేదా తిరస్కరణకు వ్యక్తిగతంగా బాధ్యత వహించవలసి ఉంటుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలకు ఉపాధి డాక్టర్ కాపా మురళీకృష్ణ



**వైరా సూర్య ఆర్సి ః**

మహిళలు ఆర్థికంగా తోడ్పాటు ను ఇచ్చే విధంగా కుట్టు మిషన్లు ఉపయో గపడతాయని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు వైరాకు చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ లు అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఎంతో మంది మహిళలకు వారి ఉపాధికు ఉపయో గపడే విధంగా పలు రకాలుగా సహాయ సహకారాలు అందిం చడం జరిగిందని భవిష్యత్తులో నిజమైన' నిరుపేదలకు ఇదేవిధంగా సహకారం అందించ˝డానికి తాము సిద్ధంగా ఉన్నామని' ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ కోఆర్డినేటర్ యు.శ్యాంబాబు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ తదితరులు పాల్గొని వైరాకు చెందిన పఠాన్ గౌసియ బేగం షేక్ చిన్న పుల్లాభి. లకు కుట్టుమిషన్లు అందజేశారు.

**పదవి విరమణ పొందిన టెలికం ఉద్యోగిని జి కృష్ణ బాయికి వరి కుటుంబం నేపథ్యం దృశ్య**

# టెలికం ట్రాన్స్కో ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

టిజి. ట్రాన్స్కో, ఓ.యం.సి సర్కిల్, విద్యుత్ ఉద్యోగులు ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన వారికి ఘన సన్మానం టీజీ ట్రాన్స్కో ఖమ్మం సర్కిల్ నందు వివిధ హోదాలో పనిచేసిన అధికారులు ఏడీలు పిల్లి ప్రసాద్ , ఆర్ మార్టిన్ మరియు పిఓ వెంకటేశ్వర్లు ల రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకాలం తమ సర్వీస్ లో తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా గత నెలలో పదవి విరమణ పొందిన టెలికం ఉద్యోగిని జి కృష్ణ బాయికి వరి కుటుంబం నేపథ్యం దృశ్య టెలికం ట్రాన్స్కో ఏడిఇగా పనిచేస్తున్న బి బాబు నాయక్ ప్రేరణతో ట్రాన్స్కో నందు పనిచేస్తున్న ఉద్యోగస్తులందరూ కలిసి తమ వంతుగా మొత్తం ఐదు లక్షల రెండు వేల ఐదు వందల ఏడు



( 5,02,507) రూపాయలను చెక్కు రూపంలో రిటైర్డ్ సిఈ జి పుల్లయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఇందులో ఏడిఈ బాబు నాయక్ ఒక్కరే తమ వంతుగా ఒక్క లక్ష (1,00,000) రూపాయలను ఇవ్వడం అభినందించ తగిన విషయమన్నారు . ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ రాంబాబు , డీఈలు కృష్ణారావు , దాసు , స్వామి , నాగరత్నం మేడం మరియు ఇతర ట్రాన్స్కో ఉద్యోగులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. సహాయ ఆచార్యుడు జి. ప్రభాకర్‌కు డాక్టరేట్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల సి.యస్.ఈ. విభాగపు సహాయ ఆచార్యుడు గంటెల ప్రభాకర్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. "ఎన్హాన్స్ మెథడాలజీస్ ఫర్ డేటా సెక్యూరిటి ఇన్ క్లౌడ్ ఎన్విరాన్మెంట్ యూజింగ్ డీప్ లెర్నింగ్ మోడల్స్" అనే అంశం పై డా? బొబ్బా బసవేశ్వరరావు పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెక్యూరిటీ, డీప్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై పరిశోధన ద్వారా తన అనుభవం విద్యార్థులకు, సి.యస్.ఈ విభాగ అభివృద్ధికి దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. కాగా ప్రభాకర్ చింతకాని మండలం, అనంతసాగర్ గ్రామ వాసి కావడం వలన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో పాటు గ్రామ వాసులు ప్రభాకర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎం జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంతాప సభలు.. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి నవంబర్ 1)మండల పరిధిలోని మారారు గ్రామంలో ఈనెల నవంబర్ 1 నుండి 9 వరకు భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల సంతాప సభల పిలుపులో భాగంగా కారేపల్లి మండలం మాదారం గ్రామంలో కామ్రేడ్ బిక్కిమియా హనుమంతరావుల స్థూపానికి రంగులు హద్ది సభ కోసం ముస్తాబు చేస్తున్న మాదారం గ్రామ కమిటీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలు రంగులు వేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం - ఎమ్మెల్యే రాగమయి

- కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే
- పనిచేస్తున్న ప్రభుత్వాన్ని దీవించండి





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. ముత్తగూడెం గ్రామ ంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారం భించారు. అనంతరం పెనుబల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పెనుబల్లి తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షులు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లిళ్లకు అప్పుల పాలు అవుతు న్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకునే విధంగా 1లక్ష 116రూపాయలు అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండు సంవత్సరంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో దూసుకెళ్లే విధంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా పేదవారికి ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఐదు లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండో సంవత్సరంలో మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిందని అన్నారు. పేద ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, షేక్ కరిముల్లా, పసుమర్తి విశ్వనాథ్, ఆళ్ల నరేంద్ర, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, బుక్కా కృష్ణవేణి, వీరబోయిన ప్రకాష్, నల్లమోతు సునీల, పోతురాజు కిషోర్, భూక్య ప్రసాద్, గోదా చెన్నారావు, జిల్లెల్ల నరసింహస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జీ.ఎంగా చింతల శ్రీనివాస్

- జీ.ఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఐఎన్టియుసి నాయకులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణి సత్తుపల్లి ఏరియా జీ.ఎం గా చింతల శ్రీనివాస్ శనివారం తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని జి.ఎం ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే , శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతించారు. అనంతరం ఐఎన్టీయూసీ నాయకులను పరిచయం చేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనకు ఐఎన్టీయూసీ యూనియన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. జి.ఎం మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న చేయడానికి నేను సిద్ధంగా ఉంటానని ఉద్యోగులు , అధికారుల సహకారంతో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు జే.వి.యర్ సిహెచ్పి డీ.జీ.ఎం సోమశేఖర్ , మేనేజర్లు రాజేశ్వరరావు , రామకృష్ణ , కళ్యాణ్ రామ్ ఇతర ముఖ్య అధికారులు ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , నాయకులు కోటి , ఐ వి రెడ్డి , మురళి , రాము , వెంకటస్వామి , సతీష్ , శ్రీకాంత్ , రాంబాబు , రాజేందర్ , గోపి , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నీలాద్రిశ్వర స్వామికి అన్నాభిషేకం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువైయున్న శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం ఏకాదశి పర్వదినమును పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయానే భక్తులు కోనేటి స్నానమాచరించి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. నాలుగు గంటల నుండి పరమేశ్వరునికి అభిషేకం ప్రారంభించారు. అమాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము ఈ పర్వదినం సందర్భంగా స్వామివారికి అన్నాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. నీలాద్రిశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు కార్తీక మాస ఏర్పాట్లను పరివేక్షించారు. భక్తుల సౌకర్యార్థం కార్యనిర్వాహణాధికారి రినోవేషన్ కమిటీ భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు.





# మతి స్థిమితం లేని వ్యక్తిని ఆరోగ్యవంతునిగా చేసి కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవా ఫౌండేషన్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గత ఆరు సంవత్సరాల క్రితం గుర్తుతెలియని 60 సంవత్సరాల వృద్ధుడు మతిస్థిమితం కోల్పోయి ఖమ్మంలో తిరుగుతుండగా ప్రజల సమాచారం మేరకు పోలీసులు అన్నం ఫౌండేషన్ లో చేర్చగా అతనికి వసతి సపర్యాలుచేసి ఆహారం అందించి వైద్యం చేయించగా ఇటీవల నాది మహారాష్ట్ర నాగపూర్ జిల్లా కటోలు గ్రామానికి చెందిన రాజేంద్ర సూర్యవంశం నా భార్య పేరు వందన కుమారుడు మ గేష్ అని చెప్పగా పెట్రోల్ పోలీసుల ద్వారా ఆచూకీ కనుగొని పేదవారైనందున మహారాష్ట్ర నుండి ఖమ్మం రాలేక ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ ఖమ్మం నుండి రైలు ద్వారా నాగపూర్ వెళ్లి అక్కడి నుండి కటోలు గ్రామానికి తీసుకెళ్లి కటోలు పోలీసుల సమక్షంలో కుటుంబ సభ్యులైన భార్య వందనకు కుమారుడు మహేష్ కు అన్నం పౌండేషన్ వారు అప్పగించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆరు సంవత్సరాల తర్వాత నా భర్తని అప్ప జెప్పినని కుమారుడికి తగిన అప్పగిస్తున్నారని అన్నం ఫౌండేషన్ అక్కడి పోలీసు వారు కుటుంబ సభ్యులు ప్రజలు ప్రజాప్రతినిధులు అన్నం ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఇతను తప్పిపోయినాడు అని పోలీస్ స్టేషన్లో పిటిషన్ కూడా మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చి ఉన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఇన్ని సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చిన తండ్రిని మేళ తాళాలతో ఘన స్వాగతం పలికి ఇంటికి తీసుకెళ్లినారు. ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఈ రోజు ఖమ్మం నగరంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఖమ్మం 35వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు దరిపల్లి శ్రీనివాస్-కళావతి కు మార్తె ప్రియాంక-లవకుమార్ వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు. ఖమ్మం 47వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మాటేటి నాగేశ్వరరావు తల్లి మాటేటి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ రోజు వారి దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఖమ్మం శ్రీనివాసనగర్ 27వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశబోయిన తిరుపతయ్య అనారోగ్యంతో మరణించారు. వారి పార్ధివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి తిరుపతయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఖమ్మం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు అత్త తంగేళ్ల అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ RJC కృష్ణ, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, నాయకులు పాలడుగు పాపారావు, మాటూరి లక్ష్మినారాయణ, ఖయుమ్, లెలిన్ చౌదరి, మాటేటి కిరణ్, రామారావు, షకీనా, ఉస్మాన్, మల్లేశం, ఆరెంపుల వీరభద్రం, మస్తాన్, ఎర్రా అప్పారావు, గోలి అనూప్, మన్నే వెంకటరమణ, దయాకర్, త్వోసిఫ్, ఫిరోజ్, ఇజార్, మధు, కోటేశ్వరరావు, పవన్, రాజు గౌడ్, అశోక్, రాకేష్, అఫ్రోజ్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 02 నవంబర్ 2025

# ఎంపీ వద్దిరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు ముస్లిం ప్రముఖులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల సుపరిపాలనలో ముస్లిం లతో పాటు ఇతర మైనారిటీ వర్గాల సంక్షేమం,భద్రత,ఉన్నతికి విశేష కృషి చేశారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీని వీడి ఎంపీ రవిచంద్ర సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా శనివారం రాత్రి లక్ష్మీనరసింహా నగర్ లో జరిగిన సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారని, శాంతిభద్రతలు సజావుగా ఉండడంతో ప్రజలు ప్రశాంతంగా జీవించారని,నగరం గొప్పగా అభివృద్ధి చెందినదన్నారు.కాంగ్రెస్ పాలనలో నగరాభివృద్ధి పూర్తిగా కుంటుపడడంతో పలువురు ముస్లిం ప్రముఖులు ఆ పార్టీని వదిలి ప్రతి నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ లో చేరడం పట్ల ఎంపీ రవిచంద్ర హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సుమారు 80 మందికి గులాబీ కండువాలు కప్పి



గులాబీ దళంలోకి సాదరంగా ఆహ్వానించారు.మనమందరం కలిసి పార్టీ అధినేత కేసీఆర్ పంపించిన సునీతకు ఘన చేకూర్చేందుకు అంకిత భావంతో ముందుకు సాగుతూ, ఆదివారం సాయంత్రం వెంకటగిరి చౌరస్తాలో జరిగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో తరలివెళ్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్","బీఆర్ఎస్ కారు గుర్తుకే మన ఓటు"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా స్మార్ట్ కిడ్జ్ వన సమారాధన

**-చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వన ప్రాంగణం**
**-ఆకట్టుకున్న మ్యాజిక్ షో**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఉరకలేసే ఉత్సాహంతో స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు స్థానిక చెరుకూరి మామిడి తోటలో శనివారం నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన అందరిలో ఉల్లాసాన్ని నింపింది. నృత్యాలతో వన ప్రాంగణం హోరెత్తింది. సంతోషంగా చిన్నారులు నిర్వహించిన పలు రకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రోజంతా పాఠశాల చిన్నారులు వనంలో గడిపి స్నేహ బంధాన్ని చాటారు. పుస్తకాలతో బిజీబిజీగా రోజుల తరబడి కాలం గడుపుతున్న పాఠశాల చిన్నారులకు ఆటవిడుపుగా నిర్వహించిన వన సమారాధన విద్యార్థులలో మరింత హుషారుని నింపింది. అల్లరి చేస్తూ, కేకలేస్తూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరిస్తూ చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. జానపద, సాంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో వన ప్రాంగణ వేదికపై తోటి మిత్రులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మ్యాజిక్ కళాకారులు నిర్వహించిన మ్యాజిక్ ప్రదర్శన










అందరిలో సంభ్రమాశ్చర్యాలను నింపింది. తమ కళ్ళ ముందే పలు రకాల వస్తువులు మాయమై కొత్త వస్తువులు దర్శనం ఇవ్వడం విద్యార్థులను మరింతగా అబ్బురపరిచింది. ఈ సందర్భంగా వన ప్రాంగణ వేదికపై పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వనాలు మనం జీవించడానికి ప్రాణవాయువును అందిస్తున్నాయని అందుకే చెట్లను దేవతలుగా భావించి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వన సమారాధనతో విద్యార్థులలో స్నేహబంధం, సహకారం, ఇతరుల పట్ల సంఘీభావం, ఆటపాటల విన్యాసాలు ప్రతి ఒక్కరికి పొంగే ఉత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు. రోజుల తరబడి పాఠశాలలో పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఆటవిడుపుగా కార్తీక వన సమారాధన నిర్వహించడం ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో సాంప్రదాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుర్నవల్లి వాగులో వ్యక్తి మృతదేహం

**-గ్రామ నివాసిగా స్థానికులు గుర్తింపు**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామం గుండా ప్రవహించే వాగు లో శనివారం ఓ వ్యక్తి మృతదేహం ప్రత్యక్షమైంది. ఆ మృతదేహం గ్రామంలోని తూర్పు ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో తూర్పు ఎస్సీ కాలనీకి చెందిన తాడిపత్రి ఏసు (50) అనే వ్యక్తి, గ్రామంలోని రైతుల వద్ద నుంచి కొంత వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేస్తున్నాడని తెలిపారు.మొంథా తుఫాన్ కారణంగా బుధవారం భారీ కురవడంతో గురువారం తెల్లవారుజామునే పంట పొలం వద్దకు వెళ్లిన ఏసు వాగు ఉధృతిని గమనించకుండా ప్రమాదవశాత్తు వాగులో పడిపోయి ఉంటాడని గ్రామస్తులు అంటున్నారు. ఓ కార్యక్రమం పని మీద భార్య మరియమ్మ మధిర మండలంలోని నిదానపురం గ్రామంలోనీ తన పుట్టింటికి వెళ్ళటంతో,ఏసు కూడా వెళ్లి ఉంటాడని భావించామని వారు తెలిపారు .శనివారం సాయంత్రం వెంకట చలపతి దేవస్థానం సమీపములోని రాళ్ళ వాగు పరిసర ప్రాంతంలో ఒడ్డుకి కొట్టకు వచ్చిన మృతదేహం దుర్వాసన రావడంతో అటుగా వెళ్లిన ఓ రైతు మృతదేహాన్ని గమనించి స్థానికులకు సమాచారం అందించడంతో,మృతదేహాన్ని చూసి గ్రామ నివాసి తాడిపత్రి ఏసుగా గుర్తించామని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గణంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలు





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి జన్మదిన సందర్భంగా పాఠశాలలో అమరాన్ని అంటే విధంగా సంబరాలు జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది కలిసి త్రివేణి విద్యాసంస్థల అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల ద్వారా విద్యారంగంలో చేస్తున్న విశేషమైన కృషి ఎంతో కొనియాడదగినదని కోసం డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఎంతో శ్రమిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు. త్రివేణి పాఠశాలలో విద్యార్థులు సమాజంలో వివిధ రంగాలలో అత్యున్నతమైన స్థానాల్లో వారి సేవలు అందిస్తున్నారని విద్య వైద్యం ఇంజనీరింగ్ ఇలా అనేక రంగాల్లో త్రివేణి పూర్వ విద్యార్థులు సేవలను అందిస్తున్నారని అన్నారు. దీనికంతటికి వీరేంద్ర చౌదరి కృషి కారణమని వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో పాఠశాలను పాఠశాలలోని సిబ్బందిని మార్గదర్శనం చేస్తూ ముందుకు నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని డైరెక్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .

సూర్య
www.suryaa.com
ఆదివారం 02 నవంబర్ 2025

# మెడికల్ క్యాంప్ విజయవంతం

## - ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం
## - డాక్టర్ రమేష్ రెడ్డి, నున్నా నాగేశ్వరరావు






**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం వుంది అని ప్రముఖ ఇండస్ హాస్పిటల్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి , సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బి రాక్ ఆధ్వర్యంలో నెల నెలా ఉచిత మెడికల్ బిపి, షుగర్ క్యాంపు విజయవంతంగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రమేష్ రెడ్డి, నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. బిపి, షుగర్ తగ్గటానికి తినే ఆహారంలో జింక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ ఆహారం తగ్గించాలని పేర్కొన్నారు. తినే ఆహారం కూడా బాగా నమిలి తినడం ఫలితంగా జీర్ణక్రియ సక్రమంగా వుంటుంది అని తెలిపారు.ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు సి భారవి, జయశ్రీ, జొన్నలగడ్డ వరుణ్, రావిళ్ళ రంజిత్, వెంకట్ రెడ్డి, గుర్రం వినీల్, డి దినేష్, అభినయ్ జోగల పాల్గొన్నారు . అనంతరం బిపి, షుగర్, పక్షవాతం, న్యూరో, కిడ్నీ, ఆర్థో, కంటి పరిక్ష తదితర అనారోగ్య వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. తిరిగి వచ్చే నెల డిసెంబర్ 6న ఉచిత మెడికల్ క్యాంపు మంచికంటి పంక్షన్ హాల్ లో జరగబోతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, ఎం సుబ్బారావు , పారుపల్లి అరుణ కుమారి, బోడపట్ల సుదర్శన్, అఫ్జల్ , జెవెంకన్న బాబు, వాసిరెడ్డి వీరభద్రం , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల వేధింపుల నుండి రక్షించాలని రోడ్డు ఎక్కిన మహిళ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని రామన్న పాలెం గ్రామానికి చెందిన తాళ్లూరి రాజారావు భార్య సువర్తమ్మ తన భర్త రాజారావు,కుటుంబ సభ్యుల నుండి రక్షించాలని రోడ్డెక్కిన సంఘటన శనివారం జరిగింది.భర్త రాజారావు, ఆడబిడ్డలు, అల్లుళ్ళు,బంధువులు వేధింపులకు గురిచేసి రోడ్డు మీదకు నెట్టి వేశారని సువార్తమ్మ తెలిపింది. రాజారావు ఇంటి ముందు తనకు న్యాయం చేయాలంటూ వేడుకుంటు నిరసన తెలిపింది. సువార్తమ్మ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి.మండలంలోని రామన్నపాలెం గ్రామానికీ చెందిన తాళ్లూరి రాజారావు మధిర మండలం తోర్లపాడు గ్రామానికి చెందిన తనను 25 సంవత్సరాల క్రితం మూడో సంబంధంగా ఇరు కుటుంబాల పెద్దమనుషుల సమక్షంలో వివాహం చేసుకున్నాడని తెలిపారు.ఇప్పుడు నా మొదటి సంబంధం పిల్లల చదువులు పెళ్లిళ్లు, కాన్పులు అయ్యాయని. నాకు వయసు అయిపోయిందని,నా శరీరం సహకరించట్లేదు నీతో నాకు అవసరం లేదని బయటకు వెళ్ళమని భర్త అన్నాడని తెలిపారు.నీఅవసరం నా పిల్లలకు, కుటుంబానికి,అవసరం లేదని నీ దారి నువ్వు చూసుకోవాలి అంటూ నా భర్త ఆడపడుచులు బంధువులు అవమానపరిచి రోడ్డు మీదకి నెట్టివేశారు.నాకు న్యాయం చేయాలని బతిమిలాడుకున్న వినకుండా అవమానపరిచరని నాకు న్యాయం చేయాలని కోరింది.తనను అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజారావు ఇంటి ముందు నిరసన చేపట్టింది.దీంతో గ్రామ మహిళలు సువార్తకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు.

# నవీన్ యాదవ్ గెలుపు కై మంత్రి పొంగులేటి పాదయాత్ర

## ప్రచారంలో పాల్గొన్న పాలేరు కాంగ్రెస్ యువజన నాయకుడు చెన్ను వెంకటరమణ...





**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై తప్పక ఉందని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.రెహమత్ నగర్ డివిజన్ ఇంచార్జిగా ఉన్న ఆయన శనివారం మాజీ మంత్రి,కాంగ్రెస్ నేత పిజేఆర్ తల్లితండ్రుల పేరు కలిగిన శివమ్మ,పాపిరెడ్డి హిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పాదయాత్ర నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్న బిఆర్ఎస్ నాయకులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని తెలిపారు.గతంలో పిజేఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన తర్వాత ఇంతవరకు మళ్లీ అటువంటి అభివృద్దే జరుగలేదన్నారు.ధనిక తెలంగాణాను అప్పుల్లో ముంచిన గత పాలకులు పేదలకు ఇండ్లు కట్టిస్తే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్టను చేపట్టారని ఆరోపించారు.పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని బి ఆర్ ఎస్ నేతలు ఇప్పుడు కేవలం 20 నెలల్లో కాంగ్రెస్ ఏమీ చేయలేదంటూ సరిపోల్చుతున్నారని వారి అజ్ఞానానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని అన్నారు. ఎన్నికల తర్వాత తాను ప్రత్యేకంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి వచ్చి పేదలకు ఇండ్లపట్టాలు, ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు విడతల్లో పేదలకు ఇండ్లు మంజూరు చేస్తూ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున అందజేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ,మేకల మల్లిబాబు యాదవ్,పల్లెబోయిన శ్రీనివాస్,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్స్ - స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (SLC) ఘనంగా నిర్వహణ






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం జమ్మిబండ స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ప రెన్స్ (SLC) కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ స్కూల్స్ డైరైక్టర్ శ్రీమతి రామాదేవి విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు . గెస్ట్‌గా ఏజీఎం శ్రీ రామ్‌కీ పాల్గొని విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు . ఈ సందర్భంలో విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని స్వయంగా వివరించి తల్లిదండ్రుల ముందు తమ నేర్చుకున్న విషయాలను ప్రదర్శించారు . ఎస్ ఎల్ సి ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసం , నాయకత్వ నైపుణ్యం , కమ్యూ నికేషన్ స్కిల్స్ మరియు ప్రజల ముందు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధాన లక్ష్యం అని ముఖ్య అతిథులు పేర్కొన్నారు . ఎస్ ఎల్ సి కార్యక్రమం విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి , అభివృద్ధి దిశగా ముందుకు సాగడానికి మార్గం చూపుతుంది . ఈ ప్రక్రియలో తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ముగ్గురు భాగస్వాములుగా ఉంటారు . ఈ కార్యక్రమంలో ఆర్ – హెడ్ శ్రీమతి స్వాతి లక్ష్మి , కోఆర్డినేటర్ శ్రీమతి వినోద , ఆర్ ఐ క్రాంతి కుమార్ , ప్రిన్సిపాల్ రేఖ , వైస్ ప్రిన్సిపాల్ రమ్య పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను అభినందించారు . ఏజీఎం రాంకీ మాట్లాడుతూ “ఈ రకమైన కార్యక్రమాలు పిల్లల్లో నేర్చుకోవడంపై ఆసక్తిని పెంచి , భవిష్యత్‌లో స్ఫూర్తిదాయక నాయకులుగా ఎదగడానికి పునాది వేస్తాయి” అని పేర్కొన్నారు . కార్యక్రమం విజయవంతంగా ముగిసింది .